ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.12.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. సుమారు 15 రోజుల పాటు ఈ సమావేశాలు జరగనున్నాయి.

2. రాష్ట్రాన్ని మూడు ఎకానమీ రీజియన్లుగా అభివృద్ధి చేయబోతున్నామని.. వీటిని క్రోడీకరించి తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

3. హైదరాబాద్ టెక్నాలజీ హబ్ గా మాత్రమే కాకుండా.. ఏఐ కమాండ్ సెంటర్ గా, ప్రపంచ ఉత్పత్తుల తయారీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

4. దిత్వా తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పసుపు రంగు హెచ్చరిక జారీచేసింది.

**పార్లమెంటు**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈ నెల 19వ తేదీ వరకు మొత్తం 15 రోజులు సభ జరుగుతుంది. లోక్‌సభ ఉదయం 11 గంటలకు సమావేశం కాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సంతాప సూచనలు చేసి , మాజీ పార్లమెంటు సభ్యులు ధర్మేంద్ర , రిటైర్డ్ కల్నల్ సోనారామ్ చౌదరి , ప్రొఫెసర్ విజయ్ కుమార్ మల్హోత్రా , రవి నాయక్ మృతికి

నివాళులర్పించారు. ప్రజా జీవితానికి వారు చేసిన కృషిని స్పీకర్ గుర్తు చేసుకున్నారు. తరువాత సభ వారి జ్ఞాపకార్థం మౌనం పాటించింది. అనంతరం లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభం కాగా , ప్రతిపక్ష సభ్యులు... ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో సహా వివిధ అంశాలపై నినాదాలు చేశారు. విజ్ఞప్తి చేసినప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు నిరసన కొనసాగించంతో సభాపతి సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. కాగా, రాజ్యసభ ఉదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు, కొత్త సభ్యులు జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కు చెందిన గుర్వీందర్ సింగ్ ఒబెరాయ్ , చౌదరి మొహమ్మద్ రంజాన్, సజ్జాద్ అహ్మద్ కిచ్లూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈరోజు రాజ్యసభకు తొలిసారి అధ్యక్షత వహించిన చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్‌ను స్వాగతిస్తూ... రాధాకృష్ణన్ సాధారణ నేపథ్యం నుండి వచ్చి ఉప రాష్ట్రపతి పదవికి చేరుకోవడం దేశ ప్రజాస్వామ్యం నిజమైన బలాన్ని ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంటూ...

**Byte - Narendra Modi**

**NSD**

**క్యూర్**

రాష్ట్రాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్).. పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్).. రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్)గా అభివృద్ధి చేయబోతున్నామని.. తెలంగాణ కొత్త ముఖ చిత్రం ఇదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ మూడు రకాల ప్రణాళికలను క్రోడీకరించి తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. విజన్ డాక్యుమెంట్.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ పైన సచివాలయంలో నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపలి భాగాన్ని క్యూర్ గా , అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు ప్యూర్ గా , మిగతా రాష్ట్రమంతటినీ రేర్ గా విభజించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. యువత , మహిళలు, రైతులు, వివిధ సామాజిక వర్గాల ప్రజలందరి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని.. అభివృద్ధి ప్రణాళికలను

రూపొందిస్తున్నామని, ఆదాయాన్ని పెంచాలి.. పేదలకు దానిని పంచాలి అనే విధానంతో ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి

**జీఎస్**

**సీఎం టూర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు వనపర్తి జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో దాదాపు 241 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. ఆత్మకూరు నుండి గద్వాల హై లెవెల్ బ్రిడ్జ్ కు శంకుస్థాపన, 50 పడకల ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణంకి, కొత్త మార్కెట్ యార్డ్ భవన నిర్మాణం పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు.

**పీటీసీ -** వనపర్తి

**శ్రీధర్ బాబు**

హైదరాబాద్ టెక్నాలజీ హబ్ గా మాత్రమే కాకుండా.. ఏఐ కమాండ్ సెంటర్ గా , ప్రపంచ ఉత్పత్తులు రూపొందే స్థలంగా , భద్రమైన, బాధ్యతాయుతమైన ఏఐ భవిష్యత్తును నిర్మించే కేంద్రంగా మారుతోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ లో కోవాసెంట్ కొత్త ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ను ఈ ఉదయం మంత్రి ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ... ప్రపంచ వ్యాప్తంగా పలు నగరాలు కృత్రిమ మేధస్సు యుగాన్ని నడిపేందుకు పోటీ పడుతున్నాయని చెప్పారు.

**జీఎస్**

**తుమ్మల**

ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు హైవే నిర్మాణం పూర్తయితే ఆంధ్రప్రదేశ్ కు రాకపోకలు సులభమై వ్యాపార , రవాణా రంగాలకు ఊతమిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ రహదారి పనుల వేగం పెంచాలని అధికారులు , కాంట్రాక్టర్లకు మంత్రి సూచించారు. కొన్నిచోట్ల హైవే విస్తరణ , రోడ్డు లెవలింగ్ , వంతెన నిర్మాణాలపై అధికారులతో సమీక్షించారు.

**పీటీసీ** - ఖమ్మం

**కిసాన్ సమ్మాన్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తన పొలానికి ఎరువులు , విత్తనాలు కొనుగోలు చేసేందుకు ఉపయోగకరంగా ఉన్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన అర్సం సత్య నారాయణ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ - సత్యనారాయణ**

**పీటీసీ** - సిరిసిల్ల

**ఆహ్వానాలు**

భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8 , 9వ తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు జాతీయ , అంతర్జాతీయ ప్రతినిధులను ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లను ముఖ్యమంత్రి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు.

**జీఎస్**

**దిట్వా**

దిట్వా తుఫాను తీవ్ర వాయుగుండంగా బలహీనపడి కడలూరుకు తూర్పున 90 కి.మీ , కరైకల్‌కు ఈశాన్యంగా 130 కి.మీ, పుదుచ్చేరికి తూర్పున 90 కి.మీ, చెన్నైకి తూర్పున 140 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర తమిళనాడు నుండి పాండిచ్చేరి తీరాలకు సమాంతరంగా దాదాపు ఉత్తరం వైపుకు కదులుతోంది. కాగా , తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

పీఎస్

**ఎయిడ్స్**

ఈరోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈరోజు ఉద్దేశంగా ఉంది. HIV, ఎయిడ్స్ కు వ్యతిరేకంగా పోరాటంలో ప్రజలను ఏకం చేయడానికి ఒక ప్రపంచ ఉద్యమంగా దీనిని జరుపుకుంటున్నారు.

**జీఎస్**

**హెచ్ఐవి**

హెచ్ఐవి ఉన్న వారిపై వివక్ష చూపవద్దని , వారికి ఆధారం, ప్రేమ, ధైర్యం ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రజిత అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు , ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత ఆకాశవాణితో మాట్లాడుతూ.....

**బైట్ - డాక్టర్ రజిత**

**పీటీసీ - సిరిసిల్ల**

**ఇన్స్పైర్**

విద్యార్థులు సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు చేపట్టడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడుతాయని కరీంనగర్ జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీరామ్ మొండయ్య అన్నారు. కొత్తపల్లిలో జరుగుతున్న జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన , ఇన్ స్పైర్ అవార్డ్స్ మనాక్ కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ...

బైట్ - శ్రీరామ్ మొండయ్య ... (జిల్లా విద్యాశాఖ అధికారి, కరీంనగర్ )

**పీటీసీ - కరీంనగర్**

**ఏకగ్రీవాలు**

ఆసిఫాబాద్ జిల్లాలోని ఐదు ఏజెన్సీ మండలాల్లో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ పూర్తయి స్క్రూటీని కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా మండలాల్లోని పలు గ్రామ పంచాయతీలు

ఏకగ్రీవం దిశగా అడుగులు వేస్తున్నాయి. కంచన పెల్లి గ్రామ పంచాయతీతో పాటు 8 వార్డులు, లెండిగుడ, నవేగూడా, దాబా, ధనోరా, బాబేఝరి గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వచ్చాయి.

**పీటీసీ - ఆసిఫాబాద్**